


# కోచెరను

బి.పి. కరుణాకర

వీధి మొదట్లో ఆగి ఉన్న జీప్ ప్రక్కనే మోటారు బయిక్ ఆపాను. బయిక్ దిగి స్టాండు వేశాను. జీపులోంచి హెడ్‌కానిస్టేబుల్ పెంచలయ్య దిగి నా దగ్గిరకు వచ్చాడు.

''కళ్యాణ మండపం ఎక్కడ ఉందో కనుకున్నారా ?'' అడిగాను.

కనుక్కున్నట్టు పెంచలయ్య తలూపి, ''వీధి చివర ఉంది సార్'' అన్నాడు.

''జీపులో ఎవరెవరు ఉన్నారు ?'' అడిగాను.

''లారెన్స్, సుబ్బారావు, మూర్తి, ఉన్నారు.''

''పెళ్లి ఎన్నిగంటలకట ?''

''పన్నెండింటికి''

''కళ్యాణ మండపంలోకి మనవాళ్ల నెవరి నయినా పంపించకపోయావా ?''

''జి. కె. ని పంపించాను జి. కె మఫ్టీలో ఉన్నాడు...''

''అక్కడ ఎంతమంది ఉంటారు ?''

''మీరు వచ్చేముందే మండపం వయిపు వెళ్లానండి. అక్కడ ముప్ఫయి మంది కన్న ఎక్కువ ఉండరు'' అన్నాడు.

లారెన్స్, సుబ్బారావు, మూర్తి జీప్ దిగి నా దగ్గిరగావచ్చి నిలబడ్డారు

''మీరంతా ఇక్కడే ఉండండి, నేను కళ్యాణ మండపంలోకి వెళ్తాను అక్కడ మన పని ఏ ఇబ్బంది లేకుండా అయిపోతే సరి లేకుంటే విజిల్ ఊదుతాను మీరు వెంటనే వచ్చేయండి'' అన్నాను

''సరేసార్'' అన్నాడు పెంచలయ్య

నీధి దీపపు వెలుతురులో చేతి గడియారం వంక చూసుకున్నాను. పదకొండూ ఇరవయి అయిదయింది జేబులోంచి సిగరెట్టు తీసి వెలిగించాను అగ్గిపెట్టె సిగరెట్ పెట్టె జేబులో పెట్టుకుని కళ్యాణ మండపం వయిపు నడవ సాగాను. ఇంకో ముప్ఫయి అయిదు నిమిషాలలో వెంకట్రావు అనే అతను తన సహోద్యోగి అయిన రాధను పెళ్లి చేసుకోబోతున్నాడు. నేను ఇక్కడ చేయవలసిన పని ఏమిటంటే ఈ పెళ్ళి జరగ కుండా చూడాలి నిజానికి నాకు ఇది సుతారము ఇష్టంలేని పని చేయక తప్పదు. ఇది మా అసిస్టెంట్ కమీషనర్ నాకు అప్ప చెప్పాడు. ఆయన తత్వం నాకు బాగా తెలుసు. ఆయనకు

పయినుండి వత్తిడి వస్తే తప్ప ఇటువంటి పనులకు నన్ను నియమించడు. స్వతహాగా ఆయన మంచి మనిషి. వత్తిడి ఎక్కడి నుండి వచ్చిందో నాకు అర్థం కాలేదు.

చల్లటి గాలిలో నడుచుకుంటూ వచ్చి కళ్యాణ మంటపం ముందు ఆగాను. వీధి దీపపు వెలుతురు మసకగా ఉంది. బయట గోడవారగా రెండు స్కూటర్లు, నాలుగయిదు సయికిళ్లు ఉన్నాయి. గోడమీదుగా లోపలికి చూశాను. లోపల రంగు దీపాలు లేవు. జనం కూడా ఆట్టే లేరు. చివరంటూ కాలిన సిగరెట్‌ను క్రిందపడేసి బూటు కాలితో నొక్కి లోపలకు నడిచాను.

నా రాకతో సందడి రెండు నిమిషాలపాటు ఆశ్చర్యంతో ఆగింది. పెళ్లికొడుకు, పెళ్లి కూతురు పెళ్లిపీటలమీద కూర్చుని ఉన్నారు. వాళ్లముందు బ్రాహ్మణుడు కూర్చుని ఉన్నాడు. నలుగురు అయిదుగురు ఆడవాళ్లు, పదిహేనూ ఇరవయిమంది మగవాళ్లు ఉన్నారు. వాళ్లు కూర్చున్న చోటుకు నడిచాను. నా గుండె వేగంగా కొట్టుకునే చప్పుడు వినిపిస్తోంది నాకు. పెళ్లికూతురు ముఖంలోకి చూశాను. చామన ఛాయలో చక్కగా ఉంది. ఆమెకు ఇరవయి అయిదు సంవత్సరాయింటాయేమో ఎర్రపూలున్న తెల్లటి పట్టు చీరలో నాజూకుగా ఉంది. బుగ్గన చిన్న నల్లటి మచ్చ ఉంది. ఆమె మెడవంక చూశాను. మెడలో ఒంటిపేట గొలుసు మటుకు ఉంది. మంగళసూత్ర ధారణ ఇంకా జరుగలేదు. నా చూపులు పెళ్లికొడుకు మీదకు జరిపాను. అతను ఎర్రగా ఉన్నాడు. అంత లావూకాదు; సన్నమూ కాదు. మనిషి అందగాడేమీకాదు గాని ఆకర్షణీయంగా ఉన్నాడు. నా రాక వలనేమో అతని ముఖంలో కళ మటుమాయమయి భయం చోటుచేసుకుంది. అతని చేతుల్లో మంగళ సూత్రం ఉంది. చటుక్కున పెళ్లి కూతురు వయిపు తిరిగి, ''మీ పేరేకదూ రాధ ?'' అడిగాను.

ఆమె ఏదో అనబోయింది కాని అనలేదు. తలూపింది మనిషి నిబ్బరంగా ఉంది.

''ఈ పెళ్లి జరగటానికి వీల్లేదు'' గట్టిగా అన్నాను. నా గొంతు నాకే కొత్తగా ధ్వనించింది.

బ్రాహ్మణుడు లేచి కొద్ది దూరంలో చిన్న స్థంభం దగ్గిరకు వెళ్లాడు. మండపంలో గాలి స్థంభించిపోయింది.

కొద్ది క్షణాలు నిశ్శబ్దాన్ని కదిలిస్తూ ''ఎందుకు వీల్లేదు ?'' నా అంత గట్టిగా అడిగింది రాధ. ఆమె పెదాలు వణుకుతున్నాయి. కళ్లల్లో నీళ్లు తిరుగుతున్నాయి.

''అవంతే. వీల్లేదు అంటే వీల్లేదు.'' అన్నాను. నాకు ఆర్గ్యుమెంట్స్ చేయటం చాతకాదు. నా మాట బలహీనంగా ఉన్నప్పుడు అరిచినట్లు మాట్లాడటం నాకు అలవాటు. అలా మాట్లాడటంవలన ఉపయోగాలు లేకపోలేదు. అయితే ఇక్కడ పయిమాట గట్టిగా అన్నానో లేదో ఎవరో నా కాళ్లమీద పడ్డారు. ఈ సంఘటన నేను ఊహించలేదు. ఆశ్చర్య పోతూ నా కాళ్లు తన రెండు చేతులతో పట్టుకున్న ఆవిడవంక చూశాను. ఆవిడకు యాభయి అయిదు సంవత్సరాల వయసు ఉంటుందేమో ఎర్రగా, పొట్టిగా లావుగా ఉంది. ముందు ఆవిడ పెళ్లికొడుకు తాలూకు మనిషి అయి ఉంటుందనుకున్నాను. ''బాబూ, ఇనస్పెక్టరు బాబూ ! నీకు తల్లిలాటిదాన్ని, నీ కాళ్లు పట్టుకుని అడుగుతున్నాను. బాబూ ! ఈ పెళ్లి జరగనీయి. అమ్మాయి, అబ్బాయి ఇద్దరూ ఇష్టపడే పెళ్లి చేసుకుంటున్నారు. నువ్వు దయచేసి అడ్డురాకు బాబూ'' అంటూ ఏడుస్తూ వేడుకోసాగింది.

కొద్ది క్షణాలపాటు ఏంచేయాలో నాకు తోచలేదు. తేరుకుని కాళ్లు వెనక్కి లాక్కున్నాను. ముందుకు వంగి ఆమె చేతులు తప్పిస్తూ, ''లెండమ్మా, తప్పు.'' అన్నాను.

ఆవిడ లేచి కూర్చుంది. ఆవిడ కళ్లు ఎర్రగా నీళ్లతో నిండి ఉన్నాయి.

''మీరు పెళ్లికొడుకుకు ఏమవుతారు ?'' అడిగాను.

''ఏమీకాను. పెళ్లికొడుకు ఇల్లుగలావిడను. ఈ ఇద్దరికీ ఒకరంటే మరొకరికి ఎంత ఇష్టమో నీకు ఎలా చెప్పాలో నాకు అర్థం కావటం లేదు'' అని రెండు చేతులు జోడించి, ''నువ్వీ పెళ్లికి దయచేసి అడ్డం రాకు బాబూ'' అంది.

ఆవిడ మాటలకు నా మనసు కరిగిన మాట అబద్ధం కాదు గాని నేను రవంత మెతకబడేసరికి ఇదే అదననుకుని పెళ్లికొడుకు రాధ మెడలో తాళి కట్టేసరికి నాకు పిచ్చెక్కిపోయింది. నా కళ్ల ముందే ఆమె మెడలో తాళికట్టబడిందన్న సంగతి మా ఎ. సి. పి కి తెలిస్తే నన్ను ఎలా రాచిరంపాన పెడతారో నేను ఊహించగలను పిచ్చి ఆవేశంతో ఆమె మెడలో చేయిపెట్టి పసుపుతాడు అందు కున్నాను. నా చేయి వణుకుతోంది. ఒక్క గుంజు గుంజాను. తాడు ఊడి వచ్చింది. పెళ్లికొడుకు నా చేయి పట్టుకుని నన్ను వారించబోయాడు. ఒక్క నెట్టు నెట్టాను. అతను వెనక్కిపడ్డాడు. రాధ పీట మీంచి లేచి ఏడవటం మొదలెట్టేసరికి జి. కె. ముందుకు వచ్చి పెళ్లికొడుకును పట్టు కున్నాడు. జేబులోంచి ఈల తీసి రెండుసార్లు గట్టిగా ఊదాను. పోలీసులు బిలబిలమంటూ లోపలికి ప్రవేశించారు.

పోలీసులను చూడగానే ఒక్కొక్కరే నెమ్మదిగా జారుకోసాగారు. కొద్దిసేపటికి ఆయిదారుగురు తప్ప మండపం లోంచి అందరూ తప్పుకున్నారు. మా బలగం రంగంలో దిగాక నాకు ఎక్కడ లేని ధయిర్యం వచ్చింది. పెళ్లి కొడుకు లేచి నుంచున్నాడు.

''మీ ఇద్దరూ నాతోపాటు పోలీస్‌స్టేషన్‌కు రావాలి'' అన్నాను.

రాధ తల అడ్డంగా ఆడించి ''దిసీజ్ టూ మచ్. మాడండి మీరు ఇంత అన్యాయం చేయటం మంచిది కాదు. నేను మయినర్‌ని కాను. ఇద్దరం ఇష్టపడే పెళ్లి చేసు కుంటున్నాం...'' అంది ఏడుస్తూ.

రాధ ముఖంలోకి చూడటానికి నాకు ధయిర్యం చాలలేదు ''నన్ను క్షమించండి. మీరు చెప్పదల్చుకున్నది ఏదయినా ఉంటే వచ్చి పోలీస్ స్టేషన్‌లో మా ఎ. సి. పి. గారు ఉంటారు ... ఆయనకు చెప్పుకోండి...'' అని ఆమె జవాబు కయినా ఎదురు చూడకుండా వెనక్కి తిరిగి జి. కె వంక చూసి, ''వీళ్లను స్టేషన్‌కు తీసుకురండి'' అని బయటకు నడిచాను.

బయటకు వచ్చాక తాళిబొట్టు తాడు జేబులో వేసుకున్నాను. రుమాలు తీసి ముఖం తుడుచుకున్నాను. సిగరెట్ వెలిగించాను. నెమ్మదిగా నడుచుకుంటూ మోటారు సయికిలు దగ్గిరకి వచ్చి నిలబడ్డాను. కొద్దిసేపటికి

## నా కోరిక

మానవులకు కలకాలం
మధుమాసం కూర్చనా
వలపు తలపు దొంతులను
మనసులలో పేర్చనా


తెలవెన్నెల సాగరాన్ని
చెలువమ్మున చిలికి చిలికి
మానవులకు కలకాలం
వలపు సుధను పంచనా

మలయానిల కైవలిసి
చలదభంగ భంగమ్ముల
మానవులకు కలకాలం
వలపుమునక లొసగనా

మల్లెపూల సౌరభాల
వెల్లివిరియ చల్లి చల్లి
మానవులకు కలకాలం
వలపుమత్తు పెంచనా

పుంస్కోకిల స్వరంతోడ
మరిపించే గళంతోడ
సరిగ మదని సనిని దపమ
గరిస సరిగ నాలపించి
మానవులకు కలకాలం
వసంతాన్ని పాడనా
వలపుగీతి కొసరి కొసరి
కలకాలం పాడనా.

— కె. వెంకట శివయ్య




మావాళ్లు నలుగురయిదుగురిని మండపం నుండి బయటకు తీసుకువచ్చారు. వాళ్లు జీప్ వయిపు వస్తుంటే వాళ్లను స్టేషన్‌కు తీసుకు రమ్మని డ్రయివర్‌తో చెప్పి మోటారు సయికిలు ఎక్కి స్టార్ట్ చేశాను. సయికిలు ఒక్క కుదుపుతో ముందుకు కదిలింది.

పోలీస్ స్టేషన్ చేరుకుని టీ తెప్పించుకుని తాగాక సిగరెట్ వెలిగించి అలా కూర్చున్నానో లేదో జీప్ వచ్చి స్టేషన్ ముందు ఆగింది. ముందుకు వంగి కిటికీలోంచి బయటకు చూశాను. జీప్‌లోంచి ముందు రాధ దిగింది. ఆమె వెనుక మరో ఇద్దరు పెద్దమనుషులు. ఒక మధ్య వయస్కురాలు దిగారు. వెంకట్రావు రాలేదు.

వాళ్లు నా గదిలోకి అడుగిడగానే వాళ్లను కూర్చోమని చెప్పాను. రాధతో వచ్చిన వాళ్లు కూర్చున్నారు. కాని ఆమె వెంటనే కూర్చోలేదు

"దయచేసి కూర్చోండి. ఆయన ఎందుకు రాలేదు?" అడిగాను.

"ఆయనెవరు ?" అంది రాధ కోపంగా. ఆమె కళ్లు ఎర్రగా లావుగా ఉన్నాయి.

"ముందు మీరు కూర్చోండి" సౌమ్యంగా అన్నాను.

కూర్చుంది. ముందుకు వంగి రుమాలుతో కళ్లు ఒత్తుకుంటూ "నన్ను ఇక్కడకు ఎందుకు పిలిపించారు ?" అడిగింది.

"మీరు వెంకట్రావుగారితో పెళ్లి కాలేదని రాసివ్వండి" అని ఒక కాయితం, బాల్‌పెన్ ఆమె ముందుకునెట్టాను.

"షిట్. నాకు పెళ్లి అయింది. మీ కళ్ల ముందే నా పెళ్లి జరిగింది. కాదా ?"

నేను జవాబు చెప్పలేదు. సిగరెట్‌ను ఏష్‌ట్రే మీద పెట్టాను.

"మీ ఎ. సి. పి. గారు ఉన్నారా?" అడిగింది.

"లేరు."

"ఆయన వచ్చేవరకు మేము ఇక్కడ ఉండాలా ?"

"ఆయన రారు."

"మీరు మా మాటలు వినటం లేదు. ఆయనతో నేను చెప్పుకోవలసింది చాలా ఉంది."

నేను సన్నగా నవ్వి "ఆయనా నాకు మల్లె నిస్సహాయుడు. అంతే. మీరు కాయితంరాసి ఇచ్చి ఈ ముగ్గురిచేత సాక్ష్యాల సంతకం చేయించాక వెళ్లిపోవచ్చు."

రాధ కొద్ది క్షణాలు మవునంగా ఉండి, "ఈ కాయితంతో మీరేం చేస్తారు ?" అడిగింది.

"మాకు కావాలి."

"మీరు మనుషులు కాదు, రాళ్లు... నాకు ఒక్క విషయం చెప్పండి. నా పెళ్లి ఆపించమని మీకు ఎక్కడ నుండి ఆదేశాలు వచ్చాయి ?"

"నాకు తెలియదు"

"మమ్మల్ని విడదీయటం మీకు అన్యాయంగా అవుపించటంలేదూ... ? చెప్పండి! దీనికంతటికీ కారణం మా పెద్దనాన్న నరసింగరావు అని నాకు తెలుసు. నేను మిమ్మల్ని, మీ పరివారాన్ని కోర్టుకు లాగకపోతే నా పేరు రాధ కాదు. గుర్తుంచుకోండి. నన్ను ఇంత హయిరాన పెడుతున్నందుకు నా ఉసురు మీకు తగలక పోదు..." అని తెల్లకాయితం అందుకుని నేను కోరిన విధంగా రాసి సంతకం పెట్టింది. సాక్ష్యులు సంతకాలు చేశారు. ఆమె లేచి వెనక్కి తిరిగింది.

"మాట" అన్నాను.

ఆగింది.

"మీ తాళిబొట్టు తాడు తీసుకువెళ్లండి" ఆమెకు అందించాను.

ఆమె తీసుకోలేదు "మీ ఎ. సి. పి. చేత నరసింగరావు మెడలో వేయించండి" అని చరచరా బయటకు నడిచింది. ఆమె కూడా వచ్చిన మనుషులు ఆమెను అనుసరించారు. జడివాన కురిసి వెలిసినట్లయింది. తేలికగా ఊపిరి పీల్చుకున్నాను.

అరగంట తర్వాత ఎ. సి. పి. గారి నుండి ఫోను వచ్చింది. జరిగినదంతా చెప్పాక "నువ్వు రేపటి నుండి సెలవులో వెళ్లిపోతున్నావు. అర్థమయింది కదూ ? సెలవుల్లో నీకు ప్రమోషన్ ఆర్డర్స్ వస్తాయి. నీకు కరీంనగర్ ఇష్టమే కదూ" అన్నాడు.

నాకు ప్రమోషన్ మీద మా ఊరు బదిలీ అవటం ఆశ్చర్యం కలిగించలేదు. ఇందులో ఎవరో చేసిన మెహర్బానీ ఏమీలేదు. ఎప్పుడో రావలసిన ప్రమోషన్ నాకు ఇప్పుడిస్తున్నారు. ఆయనకు ఆ విషయం తెలుసు. నా ప్రమోషన్‌కూ రాధ పెళ్లికీ ముడి కాకతాళీయం తప్ప ఏమీ కాదు.

ఫోను పెట్టేయబోతూ "నరసింగరావుగారు ఎవరు సార్ ?" అడిగాను.

ఆయన వెంటనే జవాబు చెప్పలేదు. రెండు క్షణాల నిశ్శబ్దం తర్వాత "నాకు తెలియదు" అన్నాడు నాకు ఆయన మాట నమ్మబుద్ధి కాలేదు.

కరీంనగర్‌లో మూడు సంవత్సరాలు పని చేశాక మళ్లీ హైదరాబాదుకు బదిలీ అయింది. కొత్త స్టేషన్‌లో కుదుటపడ్డాక ఒక సాయంత్రం అయిదు గంటలప్పుడు పడవలాటి కారు మా స్టేషన్ ముందు ఆగింది. కారులోంచి ఒడ్డూ పొడుగూ ఉన్న ఖరీదయిన మనిషి దిగాడు. అతనికి ముప్ఫయి సంవత్సరాలుంటాయి. అతని వెనక దిగిన రాధను చూసి నేను ఆశ్చర్యపడిన మాట అబద్ధం కాదు. వాళ్లిద్దరూ లోపలికి వచ్చారు. అతను తనను తను పరిచయం చేసుకుని రాధను తన భార్యగా పరిచయం చేశాడు. కూర్చోమన్నాను. కూర్చున్నారు. ఆమె నన్ను గుర్తుపట్టినట్లులేదు.

"మేము ఎయిర్ పోర్టుకు వెళ్తూ పెట్రోలు పోయించుకోవటానికి ఈ వీధి చివర్లో ఉన్న పెట్రోలు బంక్ దగ్గిర ఆగాము. నేను దిగి పెట్రోలు పోయించుకుంటుండగా ఎవరో ఒకతను నా భార్య దగ్గిరకు వచ్చి మెడలోని




డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

## బి.వి.ఆర్. — భిలాయ్

నా వయస్సు 42 సంవత్సరములు. 10 సంవత్సరముల(క్రితం ఫామిలి ప్లానింగ్ ఆపరేషన్ చేయించుకున్నాను. సుమారు ఏడు సంవత్సరములనుండి నడుము, తుంటి భాగములో చాలా నెప్పిగా వుంటోంది డాక్టర్లు ఎక్సరేలు, మైలోగ్రాం ఎక్సరేలు తీయించి చూచినారు. అందులో ఎన్. ఎ. డి. అని వున్నది. మందులు వాడినా నెప్పి తగ్గలేదు. ఫామిలీ ప్లానింగ్ ఆపరేషన్‌కి ఈ నడుమునెప్పికి ఏ మైనా సంబంధం వున్నదా? ఈ నెప్పి తగ్గాలంటే ఏమి చెయ్యాలి?

★ ఫామిలీ ప్లానింగ్ ఆపరేషన్‌కీ నడుము నెప్పికీ సంబంధంలేదు. ఈ నెప్పి తగ్గటానికి పైపూతగా రూబ్నిసాల్ ఆయింట్‌మెంట్ వాడండి. మాత్రల వాడకంవల్ల శరీరానికి ఇతర రోగాలను సంక్రమింపజేయటం జరుగుతుంది. పైగా వాటివల్ల తాత్కాలిక ఉపశమనంమాత్రమే లభిస్తుంది. ఆడవారిలో ఒక వయస్సు దాటిన తర్వాత నడుము నెప్పి రావటం — ఒక విధంగా సహజమే!

## ఆర్. వి. ఆర్. — అసుపాత

మా తాతగారికి రక్తపుపోటు జబ్బు వున్నదని డాక్టరుగారు చెప్పారు. మోకాలు వాచి వున్నది. నడుచుటకు చాలా బాధగా వున్నది. అప్పుడప్పుడూ గుండెల్లో పోటు వస్తుందట. రక్తపుపోటుకి మందులు వాడుతున్నాము.

★ రక్తపుపోటు ఉన్నవారు, వారి రక్తపు ప్రమాణాన్ని అదుపులో ఉంచుకోవటం చాలా అవసరం. అలాగే మూత్రపరీక్ష చేయించుకోవటం కూడా అవసరమే! వయస్సు మీరిన వారిలో ఆస్టియో ఆర్త్రైటిస్ వల్ల కీళ్ల వాపులు రావటం సహజమే! వాటికి మందులు వైద్యుల సలహా మేరకు వాడుతూ ఉండాలి.

గుండెలో పోటు వచ్చినప్పుడు వైద్యులదగ్గర పరీక్షింప చేసుకోవాలి. వారి సలహా ననుసరించి ఇ. సి. జి. మొదలయిన టెస్టులు చేయించవలసి వుంటుంది.

## ఎమ్. ఎస్. ఆర్. — బెంగుళూరు

మలములో నులిపురుగులు నివారణకై మీ సలహా మేరకు 'వైపరజిన్ సిట్రేట్' రెండు బాటిల్స్ 15 రోజులపాటు రోజు రాత్రి రెండు టీస్పూనులు వాడినాను. తాత్కాలికముగా ఉపశమనము పొందినాను. మరల రెండు నెలల పిదప ప్రారంభమయినవి. శాశ్వత నివారణకు సలహా కోరుతున్నాను. వ్యక్తిగత అలవాట్లలో మార్పులు అవసరం అన్నారు. టీ, కాఫీ, సిగరెట్లు అలవాట్లున్నవి. యివి కారణమయి వుండవచ్చునా? ఇవి మానుకొనవలెనా?

★ మలవిసర్జన తర్వాత సబ్బుతో చేతులు కడుక్కోవటం, మలవిసర్జన సమయంలో పాదరక్షలు వాడటం గోళ్లను కత్తిరించటం, కాయగూరలను బాగా కడిగి వాడటం ఇవి కడుపులో పురుగులు రాకుండా చూసుకోతగిన ముందు జాగ్రత్తలు.

ఒకే కుటుంబంలో కొందరు సభ్యులకి ఈ పురుగులు ఉన్నప్పుడు అందరూ ఒకేసారి పై మందుని వాడటం అవసరం. టీ, కాఫీ, సిగరెట్లు వల్ల ఈ పురుగులు రావు. వీటిని మానటం ఆరోగ్య దృష్ట్యా మంచిదే!

## కె.వి.ఆర్. — మాచర్ల

మా స్నేహితుడికి వాతావరణం చల్లగా వున్నప్పుడు తలనెప్పి వస్తుంది. దీనికి కారణం ఏమిటి?

★ ఇది ఒక విధమైన అలర్జీ. అలా జరగటానికి ప్రత్యేక కారణం అంటూ చెప్పలేము. హిస్టమిన్ అనే పదార్థం విడుదల అవటం ఒక కారణంగా కొందరు చెప్పటం జరుగుతుంది.

రూమ్ హీటర్లు వాడటం, ఉలెన్ దుస్తులు వాడటం మూలంగా కొంత ఉపశమనం పొందవచ్చును. ★

---

## కోచెరగు

మంగళసూత్రం లాక్కుని పారిపోయాడు. అక్కడే మీ కానిస్టేబులు ఒకతను ఉంటే అతనికి చెప్పాను మీ కానిస్టేబులు, మరికొంత మంది దొంగ వెంట పడ్డారు మా మామగారయిన నరసింగరావుగారి పేరు మీరు వినే ఉంటారు. ఆయన్ని రిసీవ్ చేసుకోవటానికి ఇప్పుడు వెళ్తున్నాము. గంట తర్వాత మళ్లీ వచ్చి మీ ఫార్మాలిటీస్ పూర్తి చేస్తాము. చూడండి! కంప్లెయింట్ కూడా అప్పుడే రాసిస్తాను. వుయ్ ఆర్ ఇన్ ఎ హర్రీ టు గో'' అని నిలబడ్డాడు. రాధకూడా లేచి నిలబడింది.

వాళ్లు వెళ్లిపోయిన పావుగంట తర్వాత కానిస్టేబుల్ రహమాన్ మంగళసూత్రం దొంగిలించిన మనిషిని స్టేషన్‌కు తీసుకువచ్చాడు. వెంకట్రావును గుర్తుపట్టటానికి నాకు సమయం పట్టింది. అతను చాలా మారిపోయాడు. గుడ్డలు మాసిపోయి ఉన్నాయి. గడ్డం పెరిగి ఉంది. కళ్లు లోతుకుపోయి మనిషి సన్నగా ఉన్నాడు. రెహమాన్‌ను బయటకు పంపించి వెంకట్రావును కూర్చోమని చెప్పాను. వెంకట్రావు బెరుకుగా కూర్చున్నాడు. ముందుకు వంగి సిగరెట్‌పెట్టె అతని ముందుకునెట్టి ''సిగరెట్ తీసుకోండి'' అన్నాను.

''థాంక్స్ నేను సిగరెట్లు తాగను.'' అన్నాడు

సిగరెట్‌పెట్టెలోంచి సిగరెట్ తీసి వెలిగించాను. వెంకట్రావును ఎన్నో ప్రశ్నలు వేద్దామనిపిస్తోంది. కానీ అతని పరిస్థితి చూశాక అతని నుండి సంతృప్తికరమయిన జవాబులు దొరుకుతాయని అనిపించలేదు. అయినా చివరకు ''ఇందాక రాధ, ఆమె భర్త శ్రీహరి ఇక్కడకు వచ్చారు '' అన్నాను

వెంకట్రావు తల పయికెత్తి నా కళ్లల్లోకి సూటిగా చూశాడు. కుడిచేతితో జుట్టు సవరించుకుని, ''రాధ ఎవరు?'' అని అడిగి చటుక్కున తల తిప్పుకుని కిటికీలోంచి బయటకు చూడసాగాడు. అతని కళ్లల్లో తిరుగుతున్న నీరు నేను చూడటం అతనికి ఇష్టంలేదనుకుంటాను.

అరగంట తర్వాత ఎయిర్‌పోర్ట్ నుండి రాధ ఫోను చేసింది.

''దొంగ దొరికాడు. మీ సొమ్ముకూడా దొరికింది. ఎయిర్‌పోర్ట్‌నుండి మీరు ఇంటికి వెళ్తూ కలక్ట్ చేసుకోండి. '' అంటుంటే నా మాటలకు అడ్డు తగులుతూ ''నాకో సహాయం చేసిపెట్టండి.'' అంది

''చెప్పండి.''

''ఇప్పుడు వెంకట్రావు ఎక్కడ వున్నాడు?''

''నా ఎదురుగా కూర్చుని ఉన్నాడు.''

''మేము మీ స్టేషన్‌కు వచ్చేలోగా వెంకట్రావును వదిలిపెట్టేయండి. ప్లీజ్. . అతను మా పెద్దనాన్న కంటబడితే ఎంత గొడవ అవుతుందో నేను ఊహించగలను '' రెండు క్షణాల నిశ్శబ్దం తర్వాత ఫోను కట్ అయింది. ★